విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.11.03.2018.

# కోడి పందాలు ఆడుతున్న ఏడుగురు నిందితుల అరెస్టు

మూడు కోళ్ళు, నాలుగు కోడి కత్తులు, రూ.12,540 నగదు మరియు 22 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ది.10.03.2018వ విజయవాడ కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిది గొడవర్రు గ్రామ, పొలిమేర డొంకలో కోడి పందాలు ఆడుతున్నట్లు వచ్చిన పక్కాసమాచారం మేరకు కంకిపాడు సర్కిల్ ఇనెస్పెక్టర్ శ్రీ కోమాకుల శివాజీ గారి నేతృత్వంలో కంకిపాడు ఎస్.ఐ శ్రీ జె.హనీష్ మరియు వారి సబ్బందితో కోడి పందాలు నిర్వహిస్తున్న ప్రాంతంలో దాడిచేయ్యగా ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను, మూడు కోళ్ళను, నాలుగు కోడి కత్తులు, రూ. 12,540 నగదు మరియు 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని నిందితులపై ఆంధ్రప్రదేశ్ జూదముల నియంత్రణ చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగినిది. అనంతరం కోడి పందాలు నిర్వహిస్తున్న ప్రాంతం నుండి పారిపోయిన మరికొందరిని, స్వాధీన చేసుకున్న వాహనాల ఆదారంగా నిందితులను గుర్తించి వారిని కూడా అదుపులోనకి తీసుకోవడం జరుగుతుంది అని తెలియచేయడమైనది.

ఈ సందర్భంగా ప్రజలకు తెలియచేయునది ఏమనగా విజయవాడ నగరంలో కోడి పందాలు కాని, పేకాటలు కాని మరియు ఏ ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన పాల్గోన్న వారిపై చట్ట ప్రకారం చర్యతీసుకోవడం జరుగుతుందని, లా అండ్ ఆర్డర్ 1 డి.సి.పి శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు హెచ్చరించారు. ప్రజలు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గురించి సమాచారం తెలిసిన తక్షణమే పోలీసు వారికి గాని దయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇటువంటి జూదంలో పాల్గొని డబ్బు, సామాజిక హోదా గౌరవం పోగొట్టుకోకూడదని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, ఈస్ట్ జోన్ ఏసిపి శ్రీ వి.విజయ భాస్కర్ గారు, కంకిపాడు సర్కిల్ ఇనెస్పెక్టర్ శ్రీ కోమాకుల శివాజీ గారు, కంకిపాడు ఎస్.ఐ శ్రీ జె.హనీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

--xx--